# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023

SIDDIPET

పేజీలు PAGES : 12




నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

# మురిసిన కోనాయిపల్లి

- కదిలివచ్చిన ఊరు
- సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు
- మంగళ హారతులు ఇచ్చి.. నుదుటిన తిలకం దిద్దిన మహిళలు
- గులాబీపూల వర్షం కురిపించిన బీఆర్ఎస్ శ్రేణులు
- జనసంద్రంగా మారిన ఆలయ పరిసరాలు
- దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు
- హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ప్లకార్డుల ప్రదర్శన
- గ్రామస్తులకు అభివాదం చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..




కోనాయిపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

## ముఖ్యమంత్రి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం

**కోనాయిపల్లి ప్రజలు మురిసిపోయారు. తమ ప్రాంత** ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామానికి రావడంతో ఆనందానికి లోనయ్యారు. నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో శనివారం పండుగ వాతావరణం ఏర్పడింది. తనకు ఎంతో ఇష్టమైన, అచ్చొచ్చిన కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రి తన్నీరు హరీశ్‌రావు, నాయకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం ఆలయంలో పూజలు చేయడానికి రావడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. గ్రామ మహిళలు మంగళహారతులు పట్టి.. నుదుటిన తిలకం దిద్ది.. పూలుచల్లి అభిమాన నేతకు ఘన స్వాగతం పలికి ఆత్మీయతను పంచారు. పూజల అనంతరం సీఎం కేసీఆర్ మహిళల వద్దకు వచ్చి అభివాదం చేయడంతో వారంతా సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల వద్దకు వచ్చి అభివాదం చేసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆనందానికి లోనయ్యారు. పార్టీ శ్రేణులు పోటీపడి సీఎం కేసీఆర్‌తో కరచాలనం చేయగా.. వారందరికీ సీఎం షేక్‌హ్యాండ్ ఇచ్చారు. దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. *– సిద్దిపేట అర్బన్ /నంగునూరు, నవంబర్ 4*

- బెజ్జంకి మండలంలో కాంగ్రెస్, బీజేపీకి షాక్



# చేరికల జోష్

బెజ్జంకి మండలంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరినట్లు ప్రకటన

3



దుబ్బాకలో ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి తదితరులు

# నీరాజనం

- జనగామ పట్టణంలో పల్లా సతీమణి నీలిమ విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన
- కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి
- పెద్దఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

7



జనగామలో ఎన్నికల ప్రచారం చేస్తూ ఓటరుతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ

## దుబ్బాకలో కారు..జోరు

- ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి
- మున్సిపాలిటీలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం
- కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యం గురించి ఆరా తీస్తున్న ప్రజలు

నిపుణ IV



మర్కూక్‌లో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

# కేసీఆర్‌తోనే అభివృద్ధి

- కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మించడం అదృష్టం
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి
- మర్కూక్ మండలంలో రోడ్డుషోకు జన ప్రభం'జనం'
- బ్రహ్మరథం పట్టిన పల్లెప్రజలు

8

**రాష్ట్రానికే మర్కూక్ మండలం ఆదర్శమని** ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. మర్కూక్ మండలంలోని పాములపర్తి, మర్కూక్, బావానందాపూర్, శివారువెంకటాపూర్, దామరకుంట, కాశిరెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం సీఎం కేసీఆర్‌కు మద్దతుగా రోడ్డుషో నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణలో అమలు చేస్తామంటున్న పథకాలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆపార్టీ నాయకులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూడు గంటల కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్ కావాలా, 24 గంటల విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా ప్రజలు ఆలోచని చేయాలన్నారు. సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే రాష్ట్రంతో పాటు గజ్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. *– మర్కూక్, నవంబర్ 4*